ఓడీ, జీడీలతో హోంగార్డుల్లో భయాందోళన

- అదర్ డిపార్ట్‌మెంట్స్ హోంగార్డులకు వేధింపులు
- మూతబడే సంస్థల్లోనే విధులు నిర్వర్తించాలని హుకుం
- జనరల్ డ్యూటీ చేయడానికి వీల్లేదని ఆదేశాలు
- 'ఆర్డర్ టు సర్వ్' కింద దూరప్రాంతాలకు బదిలీ

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): జనరల్ డ్యూటీ (జీడీ), అదర్ డిపార్ట్‌మెంట్స్ (ఓడీ) డ్యూటీల పేరుతో హోంగార్డులను ఉన్నతాధికారులు తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రాష్ట్రంలో పనిచేస్తున్న హోంగార్డులు ఓడీ, జీడీ విభాగాలుగా నియమించబడ్డారు. వారి సేవలను అధికారులు తమ జిల్లాల పరిధిలో అవసరాలను బట్టి వినియోగించుకుంటున్నారు. దీంతో 20-30 ఏండ్లుగా ఆర్టీసీ, ఎఫ్‌సీఐ, సీడబ్ల్యూసీ, ట్రాన్స్‌కో, రైల్వేస్, ఎండోమెంట్, ఇరిగేషన్, మున్సిపాలిటీల్లాంటి పలు ఇతర డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న నిర్వహిస్తున్న హోంగార్డులు ఆ విభాగాల్లోనే విధులు నిర్వర్తించాలని ఇటీవల కొత్తగా ఆదేశించినట్టు తెలుస్తున్నది. అయితే, కొన్ని జిల్లాల్లో ఇప్పటికే ఓడీలు మూతపడ్డాయి. భవిష్యత్తులో సంస్థలు మనికొన్ని జిల్లాల్లో కూడా ఓడీలు మూతపడే అవకాశం ఉన్నదని హోంగార్డులు చెప్తున్నారు. ఇతర విభాగాల్లో ఉద్యోగాలు కోల్పోయినవారు జనరల్ డ్యూటీ చేయడానికి వీల్లేదని అధికారులు ఆదేశాలివ్వడంతో రిటైర్మెంట్ దశలో ఉన్న ఎంతో మంది హోంగార్డులు ఆందోళన చెందుతున్నారు. ఇతర విభాగాల్లో పనిచేసే హోంగార్డులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, డ్యూటీలు లేక ఇప్పటికే దాదాపు 600 మంది హోంగార్డుల కటుంబాలు పస్తులుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 20 ఏండ్లుగా అన్ని డ్యూటీలు చేసిన తమపై ఇప్పుడు ఆంక్షలు విధించడంతో ఏం చేయాలో తోచడం లేదని పేర్కొంటూ.. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

సౌకర్యాలు లేకున్నా వెళ్లాల్సిందే

రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినప్పుడు సిబ్బంది కొరత కారణంగా 'ఆర్డర్ టు సర్వ్' ద్వారా హోంగార్డులను కూడా ఇతర జిల్లాలకు పంపారు. ఇప్పుడు అన్ని స్టేషన్లలో కొత్తగా కానిస్టేబుళ్లను నియమించినప్పటికీ అదే విధానంలో తమను దూర ప్రాంతాలకు పంపుతున్నారని, దీంతో నిత్యం ఎంతో దూరం ప్రయాణించాల్సి వస్తున్నదని హోంగార్డులు వాపోతున్నారు. తమకు టీఏ, డీఏ, హెచ్‌ఆర్‌ఏ, హెల్త్‌కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, లీవ్స్ వంటివి ఏమీ లేకపోయినా.. నిత్యం సొంత డబ్బులు పెట్టుకొని వందల కొద్దీ కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తున్నదని చెప్తున్నారు. కాంగ్రెస్ హయాంలో తమకు తీరని అన్యాయం చేస్తున్నాని మండిపడుతున్నారు. 90 రోజులలో హోంగార్డుల సమస్యలన్నీ పరిష్కరించడంతోపాటు ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి.. సీఎం అయ్యాక తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా 15వ తేదీ తర్వాత వేతనాలు వస్తుండటంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.30 వేల వేతనంలో ప్రయాణాలకే రూ.12 వేలు ఖర్చవుతుంటే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

డిప్యూటీ వార్డెన్ డ్యూటీలను తొలగించండి

- బీసీ గురుకుల సొసైటీ సెక్రటరీ సైదులుకు గురుకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం వినతి

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ) : లైబ్రేరియన్, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లను డిప్యూటీ వార్డెన్ డ్యూటీల నుంచి మినహాయించాలని రాష్ట్ర ప్రభుత్వ గురుకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ సెక్రటరీ సైదులును కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ.. బీసీ గురుకులాల్లో పనిచేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లతో పాటు లైబ్రేరియన్లకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి డిప్యూటీ వార్డెన్ డ్యూటీని కేటాయించాలని సొసైటీ నిర్ణయించడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. గతంలో ఇదే సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు రొటేషన్ పద్ధతిలో వార్డెన్ డ్యూటీలు కేటాయించేవారని, ఈ సంవత్సరం నుంచి ఆ బాధ్యతలను పూర్తిగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లతోపాటు లైబ్రేరియన్లపై మోపడం ఏంటని ప్రశ్నించారు. ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్ల అర్హతలు, పనివిధానం డిప్యూటీ వార్డెన్ డ్యూటీకి భిన్నమని వివరించారు. ఇప్పటికైనా పునరాలోచించి ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జనరల్ సెక్రటరీ పాపిరెడ్డి, కోశాధికారి బసవయ్య తదితరులు ఉన్నారు.

22న వ్యవసాయ వర్సిటీ నోటిఫికేషన్

- ఉద్యాన, పశు వైద్య కోర్సులకు కూడా..
- ఈ సారి రాష్ట్ర కోటా మొత్తం తెలంగాణ విద్యార్థులకే

హైదరాబాద్, మే 16 (నమస్తేతెలంగాణ): తెలంగాణ వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య యూనివర్సిటీల్లోని డిగ్రీ కాలేజీల ప్రవేశాలకు ఈ నెల 22న నోటిఫికేషన్ వెలువడనుంది. ఏపీ పునర్విభజన చట్టంలో ప్రస్తావించిన పదేండ్ల గడువు పూర్తవడంతో ఆ రాష్ట్ర విద్యార్థులకు అమలైన 15 శాతం కోటా రద్దు కానున్నది. దీంతో డిగ్రీ కాలేజీల్లో రాష్ట్ర కోటాలోని సీట్లన్నీ తెలంగాణ స్థానికులతోనే భర్తీ చేయనున్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఆ వర్గానికి సీట్లను కేటాయిస్తారు. 3 నుంచి 5 శాతానికి పెరిగిన దివ్యాంగుల రిజర్వేషన్‌ను కూడా అమలు చేయనున్నారు. అగ్రి, హార్టి, వెటర్నరీ విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లు సీహెచ్ విద్యాసాగర్, శరత్‌చంద్ర, భగవాన్ సమావేశమై ప్రవేశాల నోటిఫికేషన్, కౌన్సెలింగ్ ప్రక్రియ తదితర అంశాలపై చర్చించి విధివిధానాలను ఖరారు చేశారు. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.

నీట్‌తో సంబంధం లేకుండానే..

గతంలో నీట్ కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు నిర్వహించేవారు. ఈ సారి నీట్ కౌన్సెలింగ్‌తో సంబంధం లేకుండా దరఖాస్తులు, కౌన్సెలింగ్ దీలను ప్రకటించిన అనంతరం నెలరోజుల్లో మొదటి విడత ప్రవేశాలను పూర్తి చేసి ఆ వెంటనే తరగతులను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. మొత్తం మూడు యూనివర్సిటీల పరిధిలో 1,700కి పైగా సీట్లను భర్తీ చేస్తారు. మొత్తంగా 80 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులకు అవకాశం వస్తుంది. మిగిలిన 20 శాతం సీట్లను భారత వ్యవసాయ పరిశోధన మండలి కోటా కింద, భారత పశు వైద్యమండలి కోటా కింద అఖిల భారత స్థాయిలో భర్తీ చేస్తారు.

వ్యవసాయ కళాశాలల్లో కూలీల పిల్లలకు 15% రిజర్వేషన్లు

మూడు విశ్వవిద్యాలయాల పరిధిలో రైతు కుటుంబాల పిల్లలకు 40 శాతం సీట్ల రిజర్వేషన్ కల్పించారు. అయితే వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ 40 శాతం రిజర్వేషన్‌ను రెండు భాగాలుగా చేసింది. 25 శాతాన్ని రైతు కుటుంబాల పిల్లలకు, మిగిలిన 15 శాతాన్ని భూమిలేని వ్యవసాయ కూలీల పిల్లలకు అమలు చేయనున్నది.

సర్కార్ బడి సార్లు కొట్టుకున్నరు!

- అడ్డు వచ్చిన ఎంఈవో మేడంపైనా దాడి
- జగిత్యాల జిల్లా దోనూర్‌లో ఘటన

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో టీచర్లు దాడి చేసుకున్న ఘటనలో గాయపడిన ఎంఈవో సీతాలక్ష్మి

ధర్మపురి, మే 16 : విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయులు పేరెంట్ టీచర్ సమావేశం సాక్షిగా కొట్టుకున్న ఘటన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో చోటుచేసుకుంది. శుక్రవారం దోనూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో పక్కనే ఉన్న ఎంపీపీఎస్‌కు కలిపి సంయుక్తంగా పీటీఏ సమావేశం నిర్వహించారు. దోనూర్ జడ్పీపాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో సీతాలక్ష్మి బడిబాట తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశం అనంతరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల ఆరుబయట మాట్లాడుకుంటుండగా.. జడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్జీటీగా పనిచేస్తున్న గడిపెల్లి మహేశ్, ఎంపీపీఎస్ ఎస్జీటీ కాశెట్టి రమేశ్‌పై ఒక్కసారిగా దాడిచేశారు. ఎంఈవో సీతాలక్ష్మి వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా మహేశ్ ఆమెను దుర్భాషలాడుతూ నెట్టివేశాడు. దీంతో ఆమె ఎడమచేతి మణికట్టు విరిగింది. మహేశ్ ప్రవర్తన బాగోలేదని గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వల్లనే కక్ష పెంచుకొని దాడికి దిగాడని ఎంఈవో ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

బాలికల గురుకులాల్లో ప్రిన్సిపాల్స్‌దే బాధ్యత

- బాలికలతో నాన్‌టీచింగ్ స్టాఫ్ మాట్లాడకూడదు
- ప్రిన్సిపాల్స్‌కు ఎస్సీ గురుకుల సెక్రటరీ ఆదేశాలు

హైదరాబాద్, మే16 (నమస్తే తెలంగాణ): బాలికల గురుకులాల్లో ఆయా ప్రిన్సిపాల్స్‌దే బాధ్యత అని, విధులు నిర్వర్తించే నాన్‌టీచింగ్ స్టాఫ్ సంస్థలోని బాలికలతో మాట్లాడకూడదని ఎస్సీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ సెక్రటరీ అలుగు వర్షిణి స్పష్టం చేశారు. ఈ మేరకు గురుకుల ప్రిన్సిపాల్స్‌కు ఆమె శుక్రవారం సర్క్యూలర్ జారీ చేశారు. పార్ట్‌టైం ఉద్యోగులెవరూ ఇకపై గురుకులాల్లో ఉండకూడదని, కేవలం ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికపై మాత్రమే ఉంటారని తెలిపారు. గురుకులాల్లో రెగ్యులర్, నాన్ రెగ్యులర్ పురుష సిబ్బంది ఉండకూడదని, ఉన్నట్టు గమనిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఉన్నతాధికారుల అనుమతితో జూనియర్ అసిస్టెంట్, ఐసీటీ, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్లు బాలికల గురుకులాల్లో పనిచేయవచ్చునని పేర్కొన్నారు. అయితే నాన్ టీచింగ్ స్టాఫ్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ దాటి రావొద్దని, ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకే గురుకులాల్లో ఉండాలని స్పష్టంచేశారు. గురుకులాల్లో నైట్‌డ్యూటీల్లో మహిళా సిబ్బంది ఒకరు కచ్చితంగా ఉండాలని ఆమె వెల్లడించారు. ఆయా నిబంధనలను అమలు చేస్తానని, ఉల్లంఘనలకు పాల్పడితే బాధ్యత వహిస్తానని ప్రిన్సిపాల్స్ హామీ పత్రం ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రేపు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష

వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులపై నిషేధం

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఆదివారం నిర్వహించనున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు డిజిటల్ వాచ్‌లే కాకుండా అనలాగ్ వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులను కూడా అనుమతించరు. విద్యార్థులు చెప్పులు, శాండిల్స్ మాత్రమే ధరించాలి. ఉంగరాలు, చెవిపోగులు, ముక్కుపుల్లలు, చైన్లు, నెక్లెస్‌లు, పెండెంట్‌లు, బ్యాడ్జీలు, హెయిర్ పిన్నులను ధరించొద్దు. విద్యార్థులు అడ్మిట్‌కార్డుతోపాటు ఒరిజినల్ ఐడీ ప్రూఫ్‌ను వెంట తీసుకెళ్లాలి. అడ్మిట్‌కార్డు మీద పేరెంట్స్ కూడా సంతకం చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్‌లో క్వాలిఫై అయిన 2.5 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. అడ్వాన్స్‌డ్‌లో సాధించిన ర్యాంకుల ఆధారంగా దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్‌తోపాటు ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్

హైదరాబాద్, మే 16 (నమస్తేతెలంగాణ): తిరుమల శ్రీవారిని ఇస్రో చైర్మన్ నారాయణన్ దర్శించుకున్నారు. ఈ నెల 18న పీఎస్‌ఎల్వీ-సీ61 రాకెట్‌ను ప్రయోగించనున్న నేపథ్యంలో ఆయన స్వామివారి ఆశీస్సుల కోసం తిరుమలకు వచ్చారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నారాయణన్‌కు వేదపండితులు ఆశీర్వచనం చేశారు.

టీటీడీ వేద పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, మే 16 (నమస్తేతెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) వేద పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులను టీటీడీ ఆహ్వానించింది. టీటీడీ ఆధ్వర్యంలో తిరుమలలోని ధర్మగిరి, కీసరగుట్ట, విజయనగరం, ఐ.భీమవరం, నల్లగొండ, కోటప్పకొండలలో వేదపాఠశాలలు నడుస్తున్న విషయం తెలిసిందే. వివరాలకు టీటీడీ వెబ్‌సైట్ www.tirumala.org ని సంప్రదించాలి. అసక్తి కల్గినవారు ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలి.

ఏసీబీ పేరిట ఫేక్ కాల్స్

- ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి
- ఎవరైనా బెదిరిస్తే 1064కు ఫోన్ చేయండి : ఏసీబీ

హైదరాబాద్ మే 16 (నమస్తే తెలంగాణ): ఇటీవల అవినీతి నిరోధక శాఖ పేరిట వస్తున్న ఫేక్‌కాల్స్ రాష్ట్రంలో కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏసీబీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలైంది. ప్రభుత్వ ఉద్యోగులు నకిలీ ఫోన్‌కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని, ఏసీబీ అధికారులమని చెప్పి ఎవరైనా ఫోన్‌చేసి బెదిరిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని సూచించారు. వారు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

SUPER HIT.. నేడే చూడండి

SVC CINEMAS శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 6.00PM
ASIAN సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 4.00PM
ప్రసాద్-ఎన్.టి.ఆర్.గార్డెన్స్, పివిఆర్ - బంజారాహిల్స్, పివిఆర్ - ఎర్రమంజిల్, పివిఆర్ - మూసారంబాగ్, పివిఆర్ ఆర్.కె - బంజారాహిల్స్, పివిఆర్ ప్రిన్సెస్ - పంజాగుట్ట, పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్, పివిఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి, పివిఆర్ గలేరియా - పంజాగుట్ట, పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్, పివిఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి, పివిఆర్ గలేరియా - పంజాగుట్ట, పివిఆర్ ప్రిన్సెస్ ప్లాజా - గచ్చిబౌలి, పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ, పివిఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి, పివిఆర్ PRISM మాల్ -గచ్చిబౌలి, లులు మాల్ - కూకట్‌పల్లి, CCPL- మల్కాజ్‌గిరి, డి.ఎల్.ఎస్ - ఉప్పల్, మంత్రామాల్ - అత్తాపూర్, హుడా - శాలిబండ, పివిఆర్ - కొంపల్లి, ఐనాక్స్ - బంజారాహిల్స్, జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ, ఎంఎం.మాల్ - కాచిగూడ, సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ, అశోక ఎ/సి- వైజంక్షన్, అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల, వెంకటాద్రి - పంజాగుట్ట, పద్మలక్ష్మి - అచ్చంపేట్, తిరుమల - ములుగు, శ్రీనివాస్-అమన్‌గల్, వెంకటేశ్వర- తిరుమలగిరి, పద్మనారాయణ-చెంగూర్, మోహన్‌రంగ-పనర, శ్రీరమణ-నాగర్‌కర్నూల్, వసుంధర-భువనగిరి, ఆనంద్-భూపాలపల్లి, రామకృష్ణ-యెల్లారెడ్డిపేట్, రాఘవేంద్ర-జడ్చర్ల
PRK FILMS 8919077130

KILLER HIT... నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.30,10.15PM, సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.30,4.30,7.15,10.25, ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.30,1.30,7.15,10.25, ఏషియన్‌రాళిక - కాప్రా 1.30,7.20,10.30PM, పివిఆర్ ఫ్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.25,1.35,7.25PM, షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15,9.30PM, పివిఆర్ - ఆర్.సి.పురం 10.30,4.30,7.15,10.25, ప్రసాద్-ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.50PM, పివిఆర్ సెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట 12.00,7.30PM, పివిఆర్ ఇనార్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 12.00,4.55PM, పివిఆర్ నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 11.35,4.45PM, పివిఆర్ గలేరియా ఎ/సి - పంజాగుట్ట 11.00,5.25PM, పివిఆర్ పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 5.05,7.45PM, పివిఆర్ పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 2.30,11.05PM, పివిఆర్ ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 11.10,2.05PM, పివిఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.25PM, పివిఆర్ PRISM మాల్ -గచ్చిబౌలి 11.50,4.35PM, లులు మాల్ - కూకట్‌పల్లి 1.45PM, CCPL- మల్కాజ్‌గిరి 12.35PM, డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.30PM, మంత్రామాల్- అత్తాపూర్ 4.20PM, హుడా - శాలిబండ 1.05PM, పివిఆర్ - కొంపల్లి 11.05PM, స్కై మాల్ - సనత్‌నగర్ 12.00,8.00PM, మోవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30,8.00PM, ఐనాక్స్- బంజారాహిల్స్ 4.45PM, జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM, పద్మనెక్లెస్ మాల్ - కవాడిగూడ 1.50PM, అశోక ఎ/సి- వైజంక్షన్ 5.10PM, ఎఎఎ ఎ/సి- అమీర్‌పేట్ 10.30,4.35,10.15PM, మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.10,2.40, మిరజ్ - ఐడిపిఎల్ 11.05,2.40, మిరజ్ - చందానగర్ 11.05,5.10, అపర్ణ - నల్లగండ్ల 2.10,4.400, ఎఎంబి - గచ్చిబౌలి 1.15,7.45PM, లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30PM, ఎంఆర్ - మౌలాలి 2.00,7.15PM, జిపిఆర్- కూకట్‌పల్లి 1.30,4.30PM, ఏబీఎం - గచ్చిబౌలి 11.15,4.30, జెపి ఎ/సి - చందానగర్ 10.25,4.35,10.25PM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45, అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00, స్పర్శ ఎ/సి - కాటేదాన్ 2.30,9.30PM, శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00, ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00, వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00, తాక్మారి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00, శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
పివిఆర్‌యస్2 ఎ/సి - వరంగల్, ఏషియన్‌శ్రీదేవి ఎ/సి - హన్మకొండ, శ్రీనివాస ఎ/సి - ఖమ్మం, ముక్తశ్రీనివాస - కరీంనగర్, ఏషియన్ ఫ్యాంటసీ - కరీంనగర్, ఎబిఆర్ ఎ/సి - కరీంనగర్, ముక్తశ్రీనివాస - కరీంనగర్, SVC గోల్డ్ 70 ఎ/సి - మంచిర్యాల, ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి, SVC మల్టిప్లెక్స్ 70 ఎ/సి - గద్వాల, విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ, వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్, వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి, జిహెచ్‌ఆర్ ఎ/సి - కోదాడ, PVRజెఆర్ ఎ/సి - ఆర్మూర్, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, ఏషియన్ గీతా ఎ/సి - నిజామాబాద్, PVR వేణు ఎ/సి - నిజామాబాద్, వెంకటేశ్వర ఎ/సి - జడ్చర్ల, సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్, కిమ్మెర 70 ఎ/సి - కోరుట్ల, శాంతమహాల్ ఎ/సి - తాండూర్, లలిత ఎ/సి - నిజామాబాద్, మహేశ్వరి ఎ/సి - జహీరాబాద్, శాంతి 70 ఎ/సి - మధిర, సాయిబాలాజీ - సత్తుపల్లి, అశోక ఎ/సి - కల్వకుర్తి, సూర్యకళామందిర్ - నెక్కొండ, వసుంధర ఎ/సి - భువనగిరి, సాయిదత్త 35 ఎ/సి - మెదక్, మహనంద ఎ/సి - లక్ష్మీపేట్, మురాజ్ ఎ/సి - రాయచూర్
GLOBAL CINEMAS RELEASE

BLOCKBUSTER నేడే చూడండి

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PVR ఆర్.కె - బంజారాహిల్స్, PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట, PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్, PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి, PVR గలేరియా - పంజాగుట్ట, PVR పివిఆర్ - ఎర్రమంజిల్, PVR పివిఆర్ - మూసారంబాగ్, PVR ప్రిన్సెస్ ప్లాజా - గచ్చిబౌలి, PVR ఐకాన్ - హైటెక్ సిటీ, PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి, PVR PRISM మాల్ -గచ్చిబౌలి, లులు మాల్ - కూకట్‌పల్లి, CCPL - మల్కాజ్‌గిరి, డి.ఎల్.ఎస్ - ఉప్పల్, మంత్రామాల్ - అత్తాపూర్, హుడా - శాలిబండ, పివిఆర్ - కొంపల్లి, ఐనాక్స్ - బంజారాహిల్స్, జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ, ఎంఎం.మాల్ - కాచిగూడ, సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ, అశోక ఎ/సి - వైజంక్షన్, మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్, మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్, మిరజ్ సినిమాస్ - చందానగర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, లక్ష్మీధరసింహ - మియాపూర్, ఎఎంఆర్ - మౌలాలి, ఎంక్యూబ్ - అత్తాపూర్, ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి, ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్, సినీ స్క్వేర్ - ఉప్పల్, ఎం.జె.ఆర్ - నారపల్లి, జిపిఆర్ - కూకట్‌పల్లి, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి, టివోలి - సికింద్రాబాద్, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, విజయలక్ష్మి - ఎల్‌బినగర్, షా కాంప్లెక్స్ - చింతల్, ప్లైమాల్ - సనత్‌నగర్, స్క్వాటిసమ్ - గచ్చిబౌలి, సినీమార్ట్ - ఆర్.సి.పురం, జెపి ఎ/సి - చందానగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30, రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15, ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00, జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00, రంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15, ఇంద్రనాగేంద్ర - జీడిమెట్ల 6.15,9.15PM, SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,2.30PM, SVC శివశక్తి - కాప్రా 11.30,2.30,6.30,9.30, వెంకటరమణపద్మావతి - కాచిగూడ 9.30PM, ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.30,1.40,4.50,7.20,10.25, ఎఎంబి - గచ్చిబౌలి 10.55,1.45,4.30,7.05,10.15, PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.50,2.35,8.10,11.00, PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.40,5.25,8.10,11.00, PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూ